---

ఏమిగలదిందు నెంతపెనగిన వృథా

ఏమిగలదిందు నెంతపెనగిన వృథా కాముకపుమనసునకు కడ మొదలులేదు ||పల్లవి||

వత్తిలోపలి నూనె వంటిది జీవనము విత్తుమీదటి పొల్లు విధము దేహంబు

బత్తిసేయుట యేమి పాసిపోవుట యేమి పొత్తుల సుఖంబులకు పొరలుటలుగాక ||ఏమి||

ఆకాశపాకాశ మరుదైనకూటంబు లోకరంజకము తమలోని సమ్మతము

చాకిమణుగులజాడ చంచలపు సంపదలు చేకొనిననేమి యివి చెదరినను నేమి ||ఏమి||

గాదెబోసిన కొలుచు కర్మిసంసారంబు వేదు విడువని కూడు వెడమాయబదుకు

వేదనల నెడతెగుట వేంకటేశ్వరు కృపా మోదంబు వడసినను మోక్షంబు గనుట ||ఏమి||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla